## నిండుకుండలా మంజీరా నది



నిండు కుండలా మారిన మంజీరా నది

**మనూర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుల్‌కుర్తి వంతెన వద్ద మంజీరా నది నిండు కుండలా మారింది. మండలంలో, మంజీర నది ఎగువ ప్రాంతాల్లో మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో ఇటీవల ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడటంతో మంజీరా నదిలోకి వరద నీరు చేరుకోవడంతో నది నిండుకుండలా మారింది. మంజీరా నది నిండుకోవడంతో మనూర్, న్యాల్‌కల్ మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

## వార్త

## ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలి : ఎస్ఐ

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. గురువారం వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా మత పెద్దలతో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ మీటింగ్‌ను సీఐ కోండ్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి, మతం, కులం, వర్గం అనే భేదాలు లేకుండా అందరూ కలసి మెలిసి ఉండాలని,ప్రతీ ఒక్కరు మతసామరస్యం కాపాడుకోవాలన్నారు. ఈమధ్య కాలంలో చిన్న,చిన్న సంఘటనలు జరిగినా సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తున్నారని, అది సమాజానికి మంచిది కాదన్నారు. ముఖ్యంగా యువత ఆలోచన పెంచుకోవడంతోపాటు ఆవేశాన్ని తగ్గించుకోవాలన్నారు. సామాజిక మాద్యమాల్లో ఎవరైనా మతాలను, కులాలలను రెచ్చగొట్టే దోరణిలో పోస్టులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో హిందూ మత పెద్దలు కేడం లింగమూర్తి, శివయ్య, బత్తుల శంకర్ బాబు, రాము, అనంతస్వామి, రవీందర్, మల్లిఖార్జునరెడ్డి, రమ, రజిత, ముస్లిం పెద్దలు అన్వర్, ఎండి హస్సన్, పాషామియా, అంతేజ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



సింగూరు ప్రాజెక్టువద్ద గంగమ్మతల్లికి పూజలుచేస్తున్న మంత్రి, కలెక్టర్

## దిగువకు సింగూరు జలాలు వదిలిన మంత్రి

**పుల్కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని సింగూరు జలాశయానికి భారీగా వరద నీరు చేరుకోవడంతో ప్రాజెక్టు నీటి మట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిపి ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. నాలుగు, ఆరు నెంబర్ల గేట్లను 1.50 మీటర్ల మేర పూకెత్తి 1.628 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్ద జిల్లా కలెక్టర్‌తో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహా గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ప్రాజెక్టు సమీపంలోని టూరిజంపార్కును సందర్శించి పార్కులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్‌డిఓ పాండు, తహసీల్దార్ కృష్ణ, జోగిపేట సిఐ అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### స్వామి వారిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్



స్వామివారిని దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

**కొమురవెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున్‌స్వామిని జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. వారికి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, ఎస్ఐ రాజు, ఎంపిడిఓ, ఎండిఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పిస్తాం

### -అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**మునిపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వసతి గృహాలు, పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని హెల్త్ సెంటర్, బాలుర, బాలికల వసతి గృహాలను, మోడల్ స్కూల్‌ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల గురంచి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మోటల్ స్కూల్‌లో అదనపుస్కావెంజరును నియమించుకోవచ్చన్నారు. బాలుర హాస్టల్‌లో 50, బాలికల వసతి గృహంలో 25 బెడ్లు ఇస్తామన్నారు. వసతి గృహాలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందనరావు, ఎంపిఓ అండాలు, మార్కెటింగ్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఆశ గీత, డిప్యూటీ తహసీల్దార్ కృపానందం, ఎంఈఓ దశరథ్, టిఎస్ఎంఎస్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ఇళ్లు కూల్చివేత

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో జెసిబిలతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలో ప్రజలకు ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా ఉండేందకు వారిని పునరావాస కేంద్రాలకు తరలించి కూలిపోయే దిశకు చేరిన ఇండ్లను కూల్చుతున్నామన్నారు.ప్రజలు శిథిలమైన ఇళ్లల్లో ఉండవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖారు జ్జన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఇండ్లను కూల్చేస్తున్న దృశ్యం

# సమాజ నిర్మాణానికి గురువులే మూలం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** సమాజ నిర్మాణానికి గురువులు మూలమని, ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్‌లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మనం ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మనందరినీ ప్రేరణపరచిన, మనకు జీవన పాఠాలు నేర్పిన గురువులను స్మరించుకోవాలన్నారు.గురువు తన విద్యార్థుల జీవితాలల్లో కాంతి చూపించే దీపం అని, వారి మార్గనిర్ధేశం మన భవిష్యత్తును సాకారం చేసే శక్తిని ఇస్తుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు నేర్పించేవారు కాక మంచి విలువలు, ఆలోచనలను జీవితంలో విజయవంతం కావడానికి కావలసిన మార్గాలను నేర్పిస్తారన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని, భారతీయ సంప్రదాయంలో గురువు అందరికంటే ఎక్కువని, సంప్రదాయకంగా గురువు శిష్యుడికి లేదా విద్యార్థికి గౌరవప్రదమైన వ్యక్తి అని. గురువు శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడని అన్నారు. సాహిత్య జ్ఞానంతోపాటు తన అనుభవ జ్ఞానాన్ని పంచేవాడు, విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, విద్యాధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి తదితరులు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ సన్మానం

**పెద్దశంకరంపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పెద్దశంకరంపేట మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. పట్టణంలోని బాలికల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న చంద్రప్రకాష్, మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శేఖర్‌గౌడ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిద్దరిని గురువారం మెదక్‌లోని కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ తదితరులు వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు.

# రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**అక్కన్నపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. గురువారం అక్కన్నపేటలో జిల్లాలోని ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయడానికి పైలట్ ప్రాజెక్ట్ కింద అక్కన్నపేట మండలంలో గల ప్రసిద్ధ ప్రహర్ష ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ను ఎన్నుకున్నందున పిఎస్‌వోలకు సంబందించిన చైర్మెన్, సీఈవో,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో ఇంట్రాక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు మార్కెట్ ఫెసిలిటీ, సలహాలు తెలుపుతూ వారికి అందించే సేవలు ఎలా పనిచేస్తున్నాయో తెలిపారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యాన వనశాఖ అధికారి సువర్ణ,రైతులకు ఎపివోలు అభివృద్ధికి శాఖలోఉన్న పరిధి గురించి వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు లాభసాటిగా మారడంలో ఎస్‌పివోల పాత్ర కీలకం అని వారితో టర్నోవర్ పెరగాలంటే ముందుగా రైతులు సాగు చేసే పంటలు,దాని మార్కెట్ విలువ,మార్కెటింగ్ సౌకర్యంలాంటి అన్ని విషయాలు తెలిసిఉండాలన్నారు. మార్పులు అనేవి సులభంగా రవాని,ప్రతీ రైతు బిజినేస్ ఆలోచన కలిగి పని చేయాలన్నారు.ఇతర రాష్ట్రాలలో విజయవంతంగా అమలవుతున్న ఎస్‌పివోలను క్షేత్రస్థాయిలో చూసివచ్చేందుకు ఎలాంటి సదుపాయాలను కల్పించడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి,వ్యవసాయ,ఉద్యానవనశాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



చిన్నారులకు బరువులు తీస్తున్న దృశ్యం

**రాయపోల్ సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌషికాహారం అందిచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఐసిడిఎస్ రాయపోల్ సెక్టర్ సూపర్‌వైజర్ అనురాధ అన్నారు.సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేది వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా భాగంగా గురువారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బరువులు తీయడం జరిగిందన్నారు.పోషణ మాసం సందర్భంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆనంతరం తల్లులకు పౌష్టికాహారంపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అలువేలు మంగ,ఆశావర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు క్షేమం



పోషణమాసం వేడుకల దృశ్యం

**హుస్నాబాద్(కోహెడ), సెప్టెంబరు 5,ప్రభాతవార్త :** పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ శ్యామల అన్నారు. గురువారం కోహెడ మండలం సముద్రాల గ్రామంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా గ్రామంలోని మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై ఆశా కార్యకర్తలతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహార లోపాన్ని ఎక్కువగా పిల్లలు, గర్భిణీ, బాలింతలలో ఎక్కువ చూస్తుంటామని దీనిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోషణమాస కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ పౌష్టికాహారం గురించి పౌస్టికాహారం తీసుకోకుంటే జరగే అనర్థాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలు, బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయం అని, అందుకే అంగన్‌వాడీ కేంద్రాల ద్వార ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తిరుమలతో పాటు ఏఎన్‌ఎమ్‌లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియుతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

### జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** సీఐటీయూతోనే హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలో అనేక పరిశ్రమల్లో దాదాపు 300 మంది హమాలీ కార్మికులు లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తూ బ్రతుకున్నారని అన్నారు. వీరికి పనులు గ్యారంటీ లేదని అన్నారు.

చాలీ చాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని అన్నారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. పరిశ్రమల్లో యజమాన్యాలు హమాలీ కార్మికులకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 కోడ్‌లుగా విభజించిందని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. యూనియన్‌లు పెట్టుకోకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలను తీసుకొస్తుందన్నారు. ఇప్పటికే 12 గంటల పనిని పరిశ్రమల్లో అమలు చేస్తున్నారని అన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. హమాలీ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతిరెడ్డి, హమాలీ కార్మిక సంఘం నాయకులు ఈశ్వర్, కొండల్, కృష్ణ, వీరేష్, రాములు, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

### -అధ్యక్షుడిగా పంతులు రాజు

**పాపన్నపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల పిఆర్‌టియు కార్య వర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన పిఆర్‌టియు మండల సర్వసభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పిఆర్‌టియు మండల అధ్యక్షుడిగా పంతులు రాజు, ప్రధాన కార్యదర్శిగా దాసరి సురేష్, అసోసియేట్ అధ్యక్షులుగా సంతోష్‌కుమార్, ఫసియోద్దిన్, ఉపాధ్యక్షులుగా బాలలన పోతారెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా సంపత్ కుమారి, కార్యదర్శిగా శ్యామల, కార్యదర్శిగా నాగేశ్వర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సబ్బని శ్రీనివాస్, సుంకరి కృష్ణ, పత్రిక సంపాదక వర్గ సభ్యులుగా వెంకటరామిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి, అంజనా చారి పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయులది ప్రత్యేకమైన స్థానం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉపాధ్యాయులకు సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని...ఎవరికి దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయునికే దొరుకుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవనంలో గురు పూజోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ఉపాధ్యాయులు ఎప్పుడు జిల్లా గౌరవాన్ని కాపాడుతున్నారని తెలిపారు. టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే జిల్లా ట్రిబుల్ ఐటిలో మొదటి స్థానంలో ఉందన్నారు. బిఆర్ఎస్ సర్కారుహయాంలో అప్పటి సిఎం కెసిఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మన ఊరు మన బడ పథకంలో పాఠశాలల్లో డిజిటల్ విద్యాను ప్రారంభించారని తెలిపారు. మన ఊరు మన బడి పథకం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందన్నారు. రాష్ట్రంలో 1700 ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్య సంవత్సరం మూతపడగా జిల్లాలో 70 పాఠశాలలు మూతపడ్డాయన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేసే వరకు విద్యా వాలంటరీలను ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసి వేతలు.. ఏరవేతలు.. కోతలు తప్పా ఏమిలేవన్నారు. సిద్దిపేట ఇప్పటికే విద్యాలయాలకు నిలయంగా మారిందని లా కాలేజీ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవోలు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హరీష్‌రావు

## ఘరానా దొంగ అరెస్ట్

**కొండాపూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఘరానాదొంగను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం గ్రామం కరక్కాయల గూడెంకు చెందిన ఆంజనేయులు నల్గొండ, సూర్యాపేట, వరంగల్, ఖమ్మం, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో చోరీలకు పాల్పడిన వ్యక్తిని సదాశివపేట, కొండాపూర్ మల్కాపూర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు సీఐ చంద్రయ్య తెలిపారు. అతనుడ 39.47 తులాల బంగారం, 188 తులాల వెండి, 9,50,000 రూపాయలను రాత్రి సమయంలో గాడ నిద్రలో ఉన్న సమయంలో తాళం వేసిన ఇళ్లను చూసి రాత్రి వేళల్లో రాడు సహాయంతో తాళం విరగొట్టి ఇంటిలోని విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు తీసుకొని వెళ్తుండగా ఇంటి బయట పార్క్ చేసిన బైక్‌లను సైతం దొంగతనం చేస్తాడు, దొంగతనం చేసిన వస్తువులను గుర్తు తెలియనవి వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బులు తన త్రాగుడుకు, విలాసాలకు ఖర్చు చేస్తాడని తెలిపారు. తన దగ్గర నుండి 15.8 తులాల బంగారాన్ని రికవరీ చేశామన్నారు. చాకచక్యంగా తన సిబ్బంది వ్యవహరించి నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ చంద్రయ్య, కొండాపూర్ ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, వారి సిబ్బంది ఉన్నారు.



వివరాలు తెలుపుతున్న సీఐ చంద్రయ్య

## కుల మతాలకు అతీతంగా సేవలు చేపట్టాలి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేటవాసవీ,వనిత క్లబ్ ఆధ్వర్యంలోవాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లాపర్యటనలోభాగంగా గురువారం పలుకార్యక్రమాలనునిర్వహించారు. అభయజ్యోతిమనోవికాసకేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్లకు సన్మానంతో పాటు విద్యార్థులకుఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 50 కిలోల బియ్యంతో పాటు కిరాణసరుకులు, స్టేషనరీఅందించారు. పట్టణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో నేతిఉమారాణి వేణుకుమార్ ఆర్థికసహాయంతో 20మంది వృద్దులకు చీరలు పంపిణీ చేశారు. వాణివీరేశం దంపతులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్స్ గవర్నర్ భానూరి నర్సింలు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మురళీధర్ మనోజ్‌కుమార్, గంప కృష్ణమూర్తి, నవీన్‌కుమార్, శ్రీనివాస్, రజిని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దంపతులపై చీటింగ్ కేసు

**కోహెడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామచంద్రపురం మాజీ సర్పంచ్ వకులాభరణం భానుప్రకాష్ మాధవి దంపతులపై గురువారం చీటింగ్ కేసు నమోదుచేసినట్లు కోహెడ పోలీసులు తెలిపారు. భానుప్రకాష్, అతని భార్య మాధవి భూ విషయంలో అక్రమంగా హద్దులు పెట్టకపోతేచంపుతామని భయభ్రాంతులకు గురి చేయడంతో కోరుట్ల కొమురవ్వ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో మాజీ సర్పంచ్ వకులాభరణంభానుప్రకాష్, మాధవిలపైచీటింగ్‌కేసు నమోదుచేసినట్లువివరించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రసమయి

**బెజ్జంకి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికిచెందిన సందరి లక్ష్మణ్ ఇటీవల చేపలవేటకు వెళ్లిమృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ఓదార్చారు. ఆయన పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, బోయినిపల్లి శ్రీనివాస్‌రావు, మాసం బాబు తదితరులు ఉన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన ఏఓ వసంతరావు



అలిరాజపేటలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ వసంతరావు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను గురువారం మండల వ్యవసాయాధికారి యు. వసంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అధిక వర్షాలకు పత్తి పంట దెబ్బతిన్నదని, పత్తి పంటలో పారా విల్ట్ అధికంగా ఉండడం గమనించడం జరిగిందని, పంటలను కాపాడుకోవాలంటే రైతులు పంట పొలంలో అధిక నీరు ఉండకుండా కాల్వల ద్వారా సాధ్యమైనంత వరకు తీసివేయాలని, అదేవిధంగా పారా విల్ట్ నివారణకు లీటరు నీటికి 5 గ్రాముల 19-19-19 లేదా 13-0-45కానీ మరియు 3గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను కలిపి ఆ ద్రావణాన్ని పత్తి మొక్కల వేర్ల తడిచే విధంగా పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాళ్ళబండి బ్రహ్మాచారి, బాపురెడ్డి పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్‌ను సన్మానించిన ఏడిఏ

**గజ్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లను గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్, ఏఓలు నాగరాజు, శైలజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డికి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## నర్సాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**నర్సాపూర్ సెప్టెంబర్ 5. ప్రభాతవార్త:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా నర్సాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలోఘనంగా ఉపాధ్యాయ దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగావిద్యార్థిని విద్యార్థులుఅందరు కలిసి ఉపాధ్యాయులనుశాలూవాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు మాట్లాడుతూఉపాధ్యాయవృత్తి పవిత్రమైనదనిమహోన్నతమైనదని ఇలాంటి వృత్తినిచేపట్టినందుకు గర్వపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలహీనవర్గాల, మైనార్టీ పేదవిద్యార్థులు చదువుకుంటారని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదిగి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, వెంకట్‌రెడ్డి, సామ్యానాయక్, బాలకిషన్, శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, రమేశ్‌రాజు, సుచరిత, పుష్పలత, సునీత, ఇందిరా, హేమలత, పాల్గొన్నారు.

## గురువులను గౌరవించడం కర్తవ్యం

**నర్సాపూర్ సెప్టెంబర్ 5. ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని విధ్యార్థులు తమ .గురువులను గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా ఉండి రాష్ట్రపతిగా ఎదగాడని అన్నారు. ఆయన చూపిన బాటలో అందరు నడవాలని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు ఉపాధ్యాయులు చేసె సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, మల్లేషం, హాబీబ్‌ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, డి.ఆంజనేయులుగౌడ్, రిజ్వాన్, అశోక్, సురేశ్‌నాయక్, నర్సింగ్‌నాయక్, ఉదయ్‌నాగర్, అజ్మత్, రశీద్, ఎద్దుమల్లేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్, కృష్ణాగౌడ్. అప్పుపాల్గొన్నారు.

## వరద బాధితులకు ఫోటోగ్రాఫర్స్ ఆర్థిక సాయం

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** వరద బాదితులకు సహాయం చేయడానికి మండల ఫోటోగ్రాపర్స్ ముందుకు వచ్చారు. ఖమ్మం జిల్లా వరద బాధితులకుచిన్నశంకరంపేట మండలఫోటో గ్రాఫర్స్ రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింలుకుఅందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరి మహేష్, ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, బస్వరాజ్‌లు పాల్గొన్నారు.

## ఆవోపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

షాద్‌నగర్, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త) : ఆవోపా షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు షాద్‌నగర్ పట్టణం కేఎన్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్ అధ్యక్షులు ఎల్కుర్తి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్, ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ హాజరయ్యారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని మాటల్లోవివరించలేమనివారుతెలిపారు. అనంతరం విద్యాశాఖలో వివిధ స్థాయిలో పనిచేసిన డీప్యూటీ డీఈఓ విశ్రాంత అధికారులు, షాదనగర్‌నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న 178 మంది ఉపాధ్యాయులను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలి

### - ఎంపిడిఓ యాదగిరి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ యాదగిరి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని జగదేవ్‌పూర్ మండల అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ యాదగిరి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామాల్లో త్వరలో జరుగనున్న గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టినప్పుడు అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా తడిచెత్త, పొడిచెత్త డబ్బాలనుఏర్పాటుచేయాలని, రాత్రి వేళల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని, అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా మురికికాల్వల వద్దబ్లీచింగ్ ఫౌడర్‌ను వేయాలని, నిమజ్జన సమయాల్లో చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటుచేసి ఎలాంటి అప్రశుతులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ మండపాల వద్ద కమిటీ సభ్యులు రాత్రి వేళల్లో ఉండేలా చూసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ శివశంకర్ మాట్లాడుతూ విద్యుత్ మండపాల వద్ద అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్లు తీసుకోరాదని, సంబంధిత శాఖ అనుమతితోనే విద్యుత్ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహ సీల్దార్ రఘువీరారెడ్డి, మండల పంచాయతీ అధికారి ఎండి. ఖాజా మొహి నొద్దీన్, ఈఈ చాందీరాం, వైద్య సిబ్బంది జితేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం ఎఫ్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. గురువారం నాడు పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ఎటువంటిఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎవరైన ఆశాంతి సృష్టించే ప్రయత్నంచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. మండలపాలను ఏర్పాటు చేసే సమయంలోవిద్యుత్తు తీగలవద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజె సౌండ్ ఏర్పాటు చేయకూడదని, మండపాల ఏర్పాటుకు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

## ఘనంగా రాధా కృష్ణన్ జయంతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సర్వేపల్లి రాధాక్రిష్ణన్‌చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మాజీ సర్పంచి శ్రీలత పూలమాల వేసిఘనంగా సత్కరించారు. సూరారం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉత్తమ గెజిట్ ప్రధానోపధ్యాయుడిగా సత్కరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శివ్వంపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం గోమారం గ్రామస్థులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూడగా రోడ్డు ప్రక్కన మృతదేహంఉంది. చట్టుప్రక్కలవారిని అడగగా మూడు నాలుగు రోజుల నుండి గ్రామంలో కనిపిస్తున్నాడని, ఎవరో తెలియదని అన్నారు. గోమారం గ్రామ సెక్రటరీమన్నె కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

## మేలు కలిగించే మట్టి విగ్రహాలనే వాడండి

### - మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి పేర్కొన్నారు. గజ్వేల్ మండల కుమ్మరి సంఘంఆధ్వర్యంలోమట్టిగణపతి విగ్రహాన్ని మున్సిపల్‌చైర్మన్‌రాజమౌళికిగురువారంమున్సిపల్ కార్యాలయంలోఅందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వినాయక నవరాత్రి ఉతనసవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయక మండపాల నిర్వాహకులు మండపాల వద్ద ఎలాంటి ఆటంకం జరుగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి, గజ్వేల్ మండల అధ్యక్షుడు నాగపురి బాబు, మండల ఉపాధ్యక్షుడు కొలిచెలిమె మల్లేశం, పోచయ్య, సెగ్గారి కొండల్, కాన్గుల రమణాకర్, కుమ్మరి కిషోర్ పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు మట్టి విగ్రహాన్ని అందజేస్తున్న కుమ్మరి సంఘం నాయకులు

## సిఎం ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్‌నాయకులకు లేదు

**నర్సాపూర్ సెప్టెంబర్ 5. ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి బిఆ ర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్త, మల్లేషం, హాబీబ్‌ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, రిజ్వాన్‌లుఅన్నారు. గురువారంనర్సాపూర్‌లోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సునీతారెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉండి నియోజ కవర్గ అబివృద్ధికి ఒక్కరూపాయి కూడ తేలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచా ర్జీగా ఆవుల రాజిరెడ్డి అభివృద్ధి పనుల కోసం 20 కోట్లవరకు నిదులు తెచ్చాడని అన్నారు. ఎమ్మెల్యే పదవులులేని వారిని స్టేజీల పై కూర్చోబెట్టి ప్రోటోకాల్‌పాటించడం లేదని అనడంఎంత వరకు సమం సమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని విమర్శిస్తే బిఆర్ఎస్‌నాయకుల్లార ఖబడ్దార్ అని వారు హెచ్చరిం చారు. ఈకార్యక్రమంలో నాయకులు సురేశ్‌నాయక్, సాగర్, అజ్మత్, ఎద్దు మల్లేష్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, కృష్ణాగౌడ్. తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## గురుపూజోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ఘన సన్మానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

గురుపూజోత్సవం సందర్భంగ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ కలిసి సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆయనను నగరంలోని నివాసంలో కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా రాణించటం తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి ఫలితమని అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు, సకలజనుల సమ్మె, పలు పోరాటాలు చేసి తెలంగాణను సాధించుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పొన్నాల్ గ్రామాన్ని శామీర్‌పేట మండలంలోనే కొనసాగించాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** పొన్నాల్ గ్రామాన్ని యధావిధిగా శామీర్‌పేట మండలంలోనే కొనసాగించాలని, మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని, లేదా తూంకుంట మున్సిపాల్టీలో విలీనం చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను పొన్నాల్ గ్రామ నాయకులు కలిసి కోరారు. గురువారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ నుంచి టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ నివాసంకు పొన్నాల్ గ్రామ నాయకులు వెళ్లి కలిసి పొన్నాల్ గ్రామాన్ని మూడుచింతలపల్లి మండలంలో విలీనం చేయవద్దని కోరారు. ఆయనను కలిసిన వారిలో ఎంసి పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పొన్నాల్ గ్రామ మాజీ సర్పంచు బి సుకన్యగౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవంలో వెల్లివిరిసిన ఆనందం

**నర్సాపూర్ రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు గురువులు చేసే సహకారం వెలకట్టలేనిదని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. గురువారం నాడు నర్సాపూర్ మండలం రుస్తుంపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక్కొక్క దశలో గురువులు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమైందన్నారు. అలాంటి విద్యను అందించడంలో నిమగ్నమైన ఉపాధ్యాయులందరూ స్ఫూర్తి దాతలుగా నిలుస్తారన్నారు. ఒక సమర్ధవంతుడైన గురువు మాత్రమే తనలాంటి సమర్ధుడైన గురువులను తయారు చేయగలడన్నారు. ప్రతి ఒక్కరు గురువుల మాట తూచా తప్పకుండా పాటిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ జ్యోతి, శ్రీనివాస్‌గౌడ్, నర్సాపూర్‌బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్, ఉదయ్ కుమార్, రషీద్; అబిక్షన్, అజ్మాత్, క్రిష్ణాగౌడ్, ఆంజనేయులు, క్రిష్ణ, ఎల్లయ్య, పాల్గొన్నారు.





ఉపాధ్యాయులను శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

## గీతంలో ఉత్సాహంగా ఉపాధ్యాయ దినోత్సవం

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్(137వ)జయంతిని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపాధ్యాయ దినోత్సవన్ని జరుపుకున్నారు. ఉపాధ్యాయుల కీలక పాత్రను, దేశ నిర్మాణానికి వారి అమూల్యమైన సహకారాన్ని గుర్తించడానికి ఈ ప్రత్యేక రోజు అంకితం చేయబడిందని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గీతం విద్యార్థులు, అధ్యాపకులంతా హాజరు కావడంతో సభ ప్రారంభం కావడంతో ఆయా విద్యార్థులు వారి వారి అధ్యాపకుల నిరంతర కృషి, అంకిత భావాలను గుర్తిస్తూ శుభాకాంక్షలు తెలియచేసి, వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు సహ విశిష్ట ప్రముఖులు, ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపుతూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. జ్ఞాన ప్రకాశానికి ప్రతీకగా, జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. తమ విభిన్న ప్రతిభను ప్రదర్శించే పలు సాంస్కృతిక కార్యక్రమాలను కృతజ్ఞతా భావంతో విద్యార్థులు నిర్వహించారు. సంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో పాటు కచేరిలను ప్రదర్శించి, వాటిని తమ అధ్యాపకులకు అంకితం చేశారు. హృదయాలను హత్తుకునే ఒక విడియోను కూడ ఈ సందర్భంగా ప్రదర్శించి, అందులో తను అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలను కూడ తెలియ చేశారు. అంతే కాకుండా, అధ్యాపకుల కోసం కొన్ని ప్రత్యేక క్రీడా పోటీలను కూడ నిర్వహించి, వారి ఉత్సాహన్ని రెట్టింపు చేశారు. ప్రొఫెసర్ కె. మారుతి ప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయుడు, పద్మజలకు ఉత్తమ అధ్యాప కురాలు అవార్డులను ఇచ్చి సత్కరించారు.

## శిశుమందిర్‌లో రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు



స్వపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**గజ్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనాటి నుండి వస్తుందని, విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం కూడా మనందరికి తెలిసిన విషయమేనని, ఈ రెండింటిని పురస్కరించుకొనిగురువారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని కూడా జరుపుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**గజ్వేల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):** ప్రభుత్వ డిగ్రీ కో-ఎడ్యుకేషన్ కళాశాలలోగురుపూజోత్సవాన్నిగురువారం విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిక్కత్ అంజు అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ చేత కేక్ కట్ చేయించిఅనంతరం అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతిరావు, అకాడమిక్ కో-ఆర్డినేటర్ లక్ష్మినర్సయ్య, ఐక్యూ ఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశం, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ మహేందర్, డాక్టర్ వై.రామచంద్రం, డాక్టర్ పెద్ది రాజు, వి.మార్కండేయ, డాక్టర్ అలివేలు, డాక్టర్ కవిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ ఉన్నత పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతినిపురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు విజ యలక్ష్మి నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకుల పాత్రను చక్కగా ప్రదర్శించారు. అధ్యాపకులకు విద్యార్థులు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గురించి ప్రసంగించారు. సమ సమాజ నిర్మాణం జరగాలి అంటే విద్యార్థి దశ నుంచే ప్రారంభమవుతుందని, దీనిలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచకనీయమని ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఖయ్యూమ్

**మునిపల్లి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుదేరా యూపిఎస్‌లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యూమ్‌ను జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. విధులను అంకిత భావంతో నిర్వహిస్తున్న ఖయ్యూమ్‌ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు, పోషకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన అధికారులకు ఖయ్యూమ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రమైన మునిపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యయులుగా ఎంపిక కావడంతో గరూరం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, డీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆశవర్కర్‌లను పర్మనెంట్ చేయాలి

**సిర్గాపూర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆశ వర్కర్‌లను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆశ వర్కర్‌లు మండల కేంద్రమైన మునిపల్లిలో మెడికల్ అధికారికి వినతి పత్రంఅందచేశారు. ఈ సందర్భంగా ఆశవర్కర్‌ల యూనియన్‌నాయకురాలు భారతిమాట్లాడుతూ ఆశవర్కర్‌లకు కనీసం 26 వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. ఆశలకు ఐఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆరు నెలలవేతనంతో కూడినిప్రసూతిసెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ప్రభుత్వంచేసినహామీలనువెంటనేఅమలుచేయలన్నారు. ఎన్నికల సందర్భంగా చేసినపనులకు డ్యూటీ డబ్బులను చెల్లించాలని, లేకుంటే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మట్టి వినాయకులను అందించిన జైపాల్‌రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వినాయక చవతి ఉత్సవాలను పురష్కరించుకుని గురువారం డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్‌రెడ్డి మట్టి విగ్రాలను పంపిణి చేశారు. గురువారం పట్టణంలోని సాయిబాబ ఆలయంలో జైపాల్‌రెడ్డి తన దర్మపత్ని స్వాతితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి దంపతులు ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందచేశారు. కార్యక్రమంలో మల్‌చెల్మ సొసైటీ చైర్మన్ ఎం బుచ్చిరెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, నాయకులు కార్తీక్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, దుర్గయ్య, అర్చన సారద, ఓంకార్, విశ్వనాథ్ స్వామి, బంటు విశ్వనాథం, సుధీర్ బండారి, అఫ్సర్‌దిల్‌దార్ పాల్గొన్నారు.

## ఎలాంటి ఘటనలు లేకుండా నిమజ్జనం

### సిఐ సుధీర్‌కుమార్, ఎస్ఐమహేశ్వర్‌రెడ్డి

**గుమ్మడిదల, సెప్టెంబర్5 ప్రభాతవార్త:** డీజే సౌండ్ సిస్టం అనుమతి లేనందున మండలంలో వినాయక మండపాలవద్దఏర్పాటుచేయకూడదనిసీఐ సుధీర్‌కుమార్, ఎస్ఐమహేశ్వర్‌రెడ్డిలుఅన్నారు. గురువారంగుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో పీస్‌కమిటీసమావేశంఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూమండలపరిధిలోఉన్నటువంటిఅన్ని గ్రామల యువతవినాయకమండపాలు ఏర్పాటు చేసుకుంటున్నటువంటి వివరాలను పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్ట పంమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్‌అధికారులకుమండల నిర్వాహకులు సమాచారం ఇచ్చి సహకరించాలనిఏఈరవీందర్‌కోరారు. వినాయకమండపాలవద్దఎప్పుడూ ఒక వ్యక్తి ఉండాలని, నిమర్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలుచోటుచేసుకోకుండా చూసుకోవలసినబాధ్యతనిర్వాహకులదేఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, తహశీల్దార్ గంగాభవాని, ఎంపీవో దయాకర్‌రావు, ఏఎస్ఐ డీఎస్. రాజు, హెడ్ కానిస్టేబుల్స్ సుదర్శన్, సుధాకర్, హోం గార్డు రాజు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్‌చారి, ప్రభాకర్, నారాయణ, పద్మ, సంగీత, మాజీ ప్రజా ప్రతినిధులు సీహెచ్. కుమార్‌గౌడ్, మైనార్టీ యువ నాయకులు మహమ్మద్ ఫయాజ్, మైత్రి ఫౌండేషన్‌చైర్మన్, జిల్లా బీజేపీ ఓబీసీ కార్యదర్శిచెన్నంశెట్టిఉదయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజిరెడ్డి, గాస్కొండ బాల్‌రెడ్డి, నీనా గోస్వామి, ప్రవీణ్‌రెడ్డి, భిక్షపతిరెడ్డి, మహమ్మద్ సాధిక్, మహమ్మద్ సల్మాన్, వివిధగ్రామాలగణేష్‌మండపాలనిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుధీర్‌కుమార్



మంత్రికి మెమోంటోను అందచేస్తున్న విద్యార్థులు

## మంత్రికి మెమోంటోను అందచేసిన విద్యార్థులు

**చౌటకూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలానికి చేరుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా బస్వాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించి ఉపాధ్యా దినోత్సవంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెమోంటో అందచేశారు. విద్యార్థులను మంత్రి అభినందిస్తూ క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న మోడల్ స్కూల్ వసతి గృహాన్ని మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, నీటి పారుదల శాఖ అధికారులు కె ధర్మ సీఈ భీమ్, ఈఈ నాగరాజు, డీఈ, ఆర్‌డిఓ పాండు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం



ఉత్తమ ఉపాధ్యాయులలను అభినందిస్తున్న డీఈవో,ఎంఈవో

**కొల్చారం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ చేతుల మీదుగా మండల ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కొల్చారం మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏగొండ, అజప్పాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె. నారాయణలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను అందుకున్నారు. వీరిని జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, మండల విద్యాధికారి నీలకంఠంలు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## రాయసముద్రంలో గుర్రపు డెక్కల తొలగింపు శ్రీకారం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువులో గుర్రపు డెక్క తొలగింపునకు గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. రాయసముద్రం చెరువులో వినాయక నిమజ్జనానికి గుర్రపు డెక్క తొలగింపు అవసరమని ఇటీవల చెరువును సందర్శించిన జిహెచ్ ఎంసి మేయర్, కమిషనర్‌ల దృష్టికి కార్పొరేటర్ తీసుకెళ్లిన విషయం పాఠకులకు విధితమే. కార్పొరేటర్ వినతి మేరకు చెరువులోని గుర్రపు డెక్కల తొలగింపునకు రూ. 20 లక్షలు మంజూరు చేయడంతో గురువారం గుర్రపు డెక్క తొలగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ కోనేరు అభివృద్ధికి, 10 మంది కార్మికులతో పనులకు రూ. 15 లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో చిగురు శ్రీను, గాంధీ శ్రీను, కిరణ్‌గౌడ్, అప్పల భాస్కర్, సంపత్‌గౌడ్, నవీన్‌గౌడ్, రవిగౌడ్, కురుమ శ్రీను, పీటర్, రంజీ, ఎల్వర్తి మల్లేష్, కిట్టు, సిఎం మల్లేష్, కావాలి శ్రీరాములు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ధర్నా



ధర్నా చేస్తున్న బిజెపి శ్రేణులు

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** గత నెలలో ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అత్యాచార హత్యాయత్నానికి నిరసనగా గురువారం మెదక్‌లోని రాందాస్ చౌరస్తావద్ద బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ ఆధ్వర్యంలో ధర్నా,ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీన ఆదివాసి గిరిజన మహిళ రాఖీ కట్టడానికి కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్తున్న సందర్భంలో ఆటో డ్రైవర్ మగ్దూం అత్యాచారం చేసి కొట్టి చంపడం జరిగిందన్నారు. ఆ మహిళ కొన ఊపిరితో గ్రామస్థుల సహకారంతో ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు భద్రత కరువైందని. అనేకమంది మహిళలను అత్యాచారం చేస్తుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందన్నారు. గిరిజన మహిళపై అత్యాచార హత్యాయత్నం చేసిన మగ్దూంపై అట్రాసిటీ కేసు. హత్యాయత్నం కేసు కూడా నమోదు చయాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా మెదక్ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బక్కవారి శివ, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, కోశాధికారి విఠలేష్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన గోదావరి

**రామచంద్రాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సమాజం అభ్యున్నతికి ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎస్ఆర్ ట్రస్టు అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురం పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయ హుండీ లెక్కింపు

### -రూ. 43,22,276 ఆదాయం

**ఝరాసంగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. ఆలయానికి 59 రోజులు ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా 43లక్షల 22వేల 276 రూపాయలు చెల్లించుకున్నట్లు ఆలయ ఈఓ శశిధర్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమం ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఈఓ శశిధర్ సమక్షంతో కామారెడ్డి జిల్లా శ్రీ రాజరాజేశ్వరి సేవ సమితి వారు లెక్కించారు.



శ్రీకేతకి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం



ఇబ్రహింపూర్ పాఠశాలలో సర్వేపల్లికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్





వెలిమెల పాఠశాలలో...





బోరంచ జడ్పీలో సర్వేపల్లికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మిర్జాపూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



చౌటకూరులో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తికి సర్వేపల్లి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు నెమరేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఓల్డ్ రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుపుకున్న ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరై సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. సర్వేపల్లి చేసిన కృషిని ఈ సందర్భంగా కార్పొ రేటర్ గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రాథోడ్, సిఎం మల్లేష్, కావల శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వెలిమెల పాఠశాలలో...**

**రామచంద్రాపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ రామప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బోరంచ జడ్పీహెచ్ఎస్‌లో...**

**మనూర్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని బోరంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధక్రిష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులను సర్వోదయ సొసైటీ వారి సహకారంతో శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి మహేష్, నర్సప్ప, విజయ్, సాయిబాబ, రవికుమార్, నర్సింలు, వై నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మిర్జాపూర్‌లో...**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీకాంత్‌ను ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ సన్మానించారు. కాగా రాజ్‌కుమార్‌కు పాఠశాల ఉపాధ్యాయులు అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్రపటాన్ని బహూకరించారు.

**చౌటకూరు మండలంలో...**

**చౌటకూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్ల రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు కృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో చౌటకూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృష్ణరెడ్డి, మోహన్‌రెడ్డి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## సర్వేపల్లికి ఘన నివాళులు

**ఝరాసంగం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్వేత, ఉపాధ్యాయులు జి మల్లయ్య, బిబి సాయికుమార్, బి శ్రావణి, బి ఈశ్వరమ్మ, స్రవంతి, నాగజ్యోతి, రరోజా, జి లక్ష్మి, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## గురువులకు ఘన సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ ఆధ్వర్యంలో గురువులతో పాటు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు లేనిదే విద్య లేదు విద్య లేనిదే జ్ఞానం లేదు జ్ఞానం లేకపోతే ఈ లోకంలో మనుగడ ఉండదన్నారు. గురువే ప్రపంచానికి అధిపతి అన్నారు. విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత గురువులపైన ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలిం, వాహబ్, అజ్మత్, మెరుగు రాజు, మహిపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, రాజేష్ కన్నా, ప్రవీణ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలి అనాధలుగా మారిన తల్లి కూతురుకు దాతలు అండగా నిలుస్తున్నారు. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన మల్లుపల్లి అనసూయ భర్త చనిపోవడంతో కూతురుతో కలిసి ఇంట్లో నివాసం ఉంటుంది. భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి అనాధలుగా మారడంతో గురువారం నాడు డాక్టర్ మోహన్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 25 కిలోల బియ్యం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాపయ్యగారి నర్సింలు, కమ్మరి కిషన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సురేష్ నాయక్, కల్వకుంట సొసైటీ డైరెక్టర్, మహిపాల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తే పుట్టబోయే నవజాత శిశువులు ఆరోగ్యంగా ఉంటారని కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి అనంద్, రియాజ్ అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో గురువారం అంబేద్కర్ భవనంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సుపోసిత కిషోర బాలికలే రేపటిన శక్తి వంతమైన మహిళలు అన్నారు. అంగన్‌వాడీల్లో అందించే పౌష్టిక ఆహారం గర్భిణీలు, శిశువులకు శక్తిని ఇస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీడీఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి





లెక్చరర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రామాయంపేట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి చెప్పారు. గురువారం సర్వేపల్లి జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయునిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం సీనియర్ అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాగౌడ్, కళాశాల లెక్చరర్లు మల్లేశం, బాలప్రకాశ్, శ్రీనివాస్, ఆంజనేయులు, బాబురావు, శ్రీనివాస చారి, సురేందర్‌రెడ్డి, స్వామి, అశోక్‌గౌడ్, శ్రీశైలం, శ్రీదేవి, మస్తాన్, యాదగిరితో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర గొప్పది :డిఎం

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని హుస్నాబాద్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులను సత్కరించిన వారిలో ఆర్టీసి కంట్రోలర్, కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న డిపో మేనేజరు



పట్టణంలోని సమస్యలు తెలుసుకుంటున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

## పట్టణంలో పర్యటించిన సెట్విన్ చైర్మన్

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పట్టణంలో దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి గురువారం పట్టణంలో అల్లీపూర్, మూస నగర్, ఫయ్యాజ్ నగర్‌లలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కాలనీల్లో కొట్టుకు పోయిన రోడ్లను, దుర్గంధంగా మారిన మురుగు కాల్వలను ప్రత్యక్షంగా పరిశీలించారు. జహీరాబాద్ నుంచి అల్గోల్‌కు వెళ్లే దారిలో వంతెనను, రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను చైర్మన ఆదేశించారు. మండలంలోకి కొత్తూర్ శివారులో ప్రవహిస్తున్న నారింజ ప్రాజెక్టును పరిశీలించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయలో ఆయా శాఖల అధికారులతో చైర్మన్ ప్రత్యేకంగా సమావేశం అయి వవినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జనానికి అవసరమైన తగు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ భవనంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణిచేశారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్వజనిక్ ఉత్సవ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన మాజీ చైర్మన్ నరోత్తం



నారింజప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను, వరద నీటితో నిండుకున్న నారింజ ప్రాజెక్టును గురువారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ వృధాగా పోతున్న నారింజ నీటిని అరికట్టాలని నరోత్తం డిమాండ్ చేశారు. వరద నీరు ప్రవహించే నాలాలను, వాగులను కొందరు కబ్జాదారులు కబ్జా చేయడం, కుదించడంతోనే వరద నీరు దారి మళ్లి రోడ్లపైకి ఇండ్లలోకి చేరుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోడంతోనే నేడు ప్రజలు వస్థలు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తం చేశారు. నారింజ ప్రాజెక్టు నుంచి నీరు వృధాగా పోకుండా చుట్ట పక్కల భూగర్భజలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నారింజ కింద ఉన్న 3 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే విధంగా చూడాలని సూచించారు. నారింజను ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జి నర్సింలు, షాహీద్ పటేల్ ఉన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**హుస్నాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ, బికాం, బిఎస్సి కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు 2024,25 విద్యా- సంవత్సరంలో డిగ్రీలో చేరేందుకు ఇది చివరి అవకాశం అన్నారు. ఇది వరకు ఇతర కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఇందుకు అర్హులు కాదన్నారు. పూర్తి వివరాల కోసం 9490664677కు సంప్రదించాలన్నారు.

**ప్రిన్సిపాల్‌ను సత్కరించిన విద్యార్థులు..**

గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతితో పాటు కళాశాల అధ్యాపక బృందాన్ని శాలువాలతో సత్కరించారు. అ సందర్భంగా వారికి విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.





ప్రిన్సిపాల్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు

# పండగలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**
వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగలు జరుపుకునేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పండగలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. గణేశ్ విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం అయ్యేవరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వినాయక శోభాయాత్రను పురస్కరించుకుని రోడ్డు గుంతలమయంగా ఉండకుండా తగు మరమ్మతులు చేయాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డికి సూచించారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. విద్యుత్ సిబ్బంది నారింజ ప్రాజెక్టువద్ద, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద లైట్లు ఏర్పాటు చేయాలని, వైద్యసిబ్బంది ఫస్ట్ ఎయిడ్‌కిట్‌లు, మందులు సిద్దంగా ఉంచుకోవాలని ఆయాశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పండగలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులతోపాటు సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఆర్‌డిఓ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, మురళీకృష్ణగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు